# బీఆర్ఎస్ మ్యానిఫెస్టోపై హర్షం



ఆలేరు రూరల్ : కొలనుపాకలో పటాకులు కాల్చుతూ సంబురాలు జరుపుతున్న బీఆర్ఎస్ నాయకులు

## పటాకులు కాల్చి సంబురాలు

సీఎం కేసీఆర్ ప్రకటించిన బీఆర్ఎస్ మ్యానిఫెస్టో-2023పై ఆదివారం జిల్లా వ్యాప్తంగా హర్షాతిరేకాలు వ్యక్తమయ్యాయి. సబ్బండ వర్గాల సంక్షేమమే లక్ష్యంగా మేనిఫెస్టో రూపొందించారని బీఆర్ఎస్ శ్రేణులు సంబురపడుతున్నారు. ముచ్చటగా మూడోసారి బీఆర్ఎస్ అధికారంలో రావడం ఖాయమన్నారు. ఆయా కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలోపాల్గొన్నారు.

–నమస్తే తెలంగాణ నెట్‌వర్క్, అక్టోబర్15



రాజాపేటలో..



మధుసూదన్‌రెడ్డికి నియాయకపత్రం అందజేస్తున్న డీసీసీబీ గొంగిడి మహేందర్‌రెడ్డి

## బీఆర్ఎస్‌వై కార్యదర్శిగా మధుసూదన్‌రెడ్డి

బొమ్మలరామారం, అక్టోబర్15 : బీఆర్ఎస్‌వై మండల ప్రధాన కార్యదర్శిగా మునీరాబాద్‌కు చెందిన నాగిరెడ్డి మధుసూదన్‌రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీగా కాసుల బాలుగౌడ్ ఎంపికయ్యారు. అలాగే మునీరాబాద్ గ్రామ ఉపాధ్యక్షుడిగా మాదిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, మండల విద్యార్థి కమిటీ కార్యదర్శిగా మలిగె చందు ఎంపికయ్యారు. వీరికి ఆదివారం హైదరాబాద్‌లోని తన నివాసంలో డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువజన విభాగం నాయకులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తొంట సత్యనారాయణ, శ్రీపతి బాలయ్య, అరిగె మహేశ్, కాశీం, రమేశ్ పాల్గొన్నారు.



ఆలేరు : పట్టణంలో పటాకులు కాలుస్తూ నినాదాలు చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



మోటకొండూర్ మండల కేంద్రంలో పటాకులు కాల్చి సంబురాలు చేసుకుంటున్న బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు



భువనగిరి అర్బన్ : మహాగాయత్రి మందిరంలో పూజల్లో పాల్గొన్న భక్తులు

## దేవీ శరన్నవరాత్రులు ప్రారంభం

ఆలేరు రూరల్, అక్టోబర్15 : దుర్గామాత శరన్నవరాత్రులు ఆదివారం మండల వ్యాప్తంగా ప్రారంభమయ్యాయి. మండలంలోని కొలనుపాక, పటేల్‌గూడెం, శారాజీపేట, మంతపురి, గొలనుకొండలో యూత్ సంఘాల ఆధ్వర్యంలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్ఠించారు. తొలిరోజు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో దుర్గామాత ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

భువనగిరి కలెక్టరేట్ : దేవీ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మండలంలోని నాగిరెడ్డిపల్లి గ్రామ సమీపంలోని శివశక్తి అనుగ్రహ మహాపీఠం రమణేశ్వరంలో రమణానంద మహర్షి నేతృత్వంలో ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. మొదటి రోజు కాశీమహాదేవికి హవనం అర్చనం, అభిషేకాధి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు.

మోటకొండూర్ : మండల కేంద్రంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. తొలిరోజు మహాగణపతి పూజ, పుణ్యాహవచనం, మహాకలశ స్థాపన, స్వర్ణకవచాలంకృత దుర్గాదేవిగా అమ్మవారిని అలంకరించి ప్రత్యేక పూజలు చేశారు.

భువనగిరి అర్బన్ : పట్టణ పరిధిలోని మహాగాయత్రి మందిరం, సాయిబాబా ఆలయం, మీనానగర్, బ్రహ్మంగారి ఆలయం సమీపంలో దుర్గామాత విగ్రహాలను ఏర్పాటు చేశారు. మొదటిరోజు దుర్గామాత స్వర్ణకవచాలంకారణలో భక్తులకు దర్శనమిచ్చారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



రాజాపేట మండలంలోని పాముకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2003-04 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. అనంతరం చదువు చెప్పిన గురువులను సన్మానించారు.



సమావేశంలో మాట్లాడుతున్న మైనార్టీ నాయకుడు షాబుద్దీన్

## మైనార్టీల సంక్షేమానికి సీఎం కేసీఆర్ పెద్దపీట : షాబుద్దీన్

ఆలేరు, అక్టోబర్ 15 : మైనార్టీలంతా ఏకమై మరోసారి ముచ్చటగా మూడోసారి గొంగిడి సునీతా మహేందర్‌రెడ్డిని గెలిపించాలని మైనార్టీ పట్టణాధ్యక్షుడు షాబుద్దీన్ కోరారు. ఆదివారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యుడు రియాజ్, మైనార్టీ అధ్యక్షుడు షహబుద్దీన్, నాయకులు జబ్బార్, ముస్తఫా, మజర్, గఫూర్, అజిత్ పాషా, అంజాద్, జిలానీ, అక్బర్, ఫయాజ్, మహమూద్ మతీన్, జమాల్, గోరే, మతీన్, ముజాహిద్, సాజిద్, సోను, నూరుద్దీన్, సాధిక్, రెహమాన్ పాల్గొన్నారు.



ఆత్మకూరు(ఎం) పోలీస్‌స్టేషన్‌లో మాట్లాడుతున్న దేవేందర్‌సింగ్‌చౌహాన్

## ఎన్నికల నిబంధనలపై ప్రతిక్షణం నిఘా

- రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్‌సింగ్ చౌహాన్

ఆత్మకూరు(ఎం),అక్టోబర్15 : ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నిబంధనల అమలు కోసం పోలీస్, ఇంటెలిజెన్స్ వ్యవస్థ ప్రతిక్షణం నిఘా పెట్టిందని, ప్రతి ఒక్కరూ శాంతియుతంగా ఎన్నికలు జరిగేలా సహకరించాలని రాచకొండ పోలీస్ కమిషనర్ దేవేందర్‌సింగ్ చౌహాన్ కోరారు. ఆదివారం స్థానిక పోలీస్‌స్టేషన్‌ను సందర్శించి రికార్డులను పరిశీలించి అనంతరం మాట్లాడుతూ.. కోడ్ అమలు కోసం రాచకొండ కమిషనరేట్ పరిధిలో 25 చెక్‌పోస్టులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రచార సభల కోసం రాజకీయ పార్టీలు అనుమతి తీసుకోవాలన్నారు. ఆయన వెంట డీసీపీ రాజేశ్‌చంద్ర, ఏసీపీ మొగులయ్య, సీఐ మోతీరాం, ఎస్ఐ నాగరాజు ఉన్నారు.



బీల్యాతండాలో ఇంటింటి ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

## ప్రభుత్వ విప్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ నాయకుల ఇంటింటి ప్రచారం

తుర్కపల్లి, అక్టోబర్15 : ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని సేవాలాల్ బంజార సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు భూక్యా రవీందర్ అన్నారు. ఆదివారం మండలంలోని బీల్యాతండాలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను ఇంటింటా తిరిగి ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ నర్సింహ, భాస్కర్‌నాయక్, లచ్చిరాం పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

**WANTED**
★ రామకృష్ణ గ్రూప్ Hyd, VJA శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు, బేబి కేర్, ఇంటి/ వంటపని చేయుటకు వర్కర్స్ కావలెను. భో|| + వ|| + జీతం: 15-22 వేలు. ఏజెంట్లకు 5000/- కమీషన్. ఫోన్: 9281452833, 9281452844.
NT-320501-All

**WANTED**
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం, జీతం-16k to 18k ఏజెంట్ కమిషన్ 6k, Ph: 9640468899, 9640258899.
NT-320252-All

**WANTED**
★ Wanted Security Guards & Marketing Officers M/F at Sangareddy Sal: 25,000/-, Q: Degree, Age: 20 to 30 Yrs, Speak English & Hindi, Ph: 9490463421, 7972992966, 7093456901
NT-317971-All

**గమనిక**
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/-
ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059
మిర్యాలగూడ : 9182777059